# బాల చిన్నది గోలరా

బాల చిన్నది గోలరా
కడు ముదిమి యవనము లేదురా!
నీలమేఘూ మధ్యమందొక
మెరుపువలె మెరసేనురా

తొమ్మిదీ దరవాజులమరిన
మేడగది నున్నాదిరా
నమ్మకముగల బంటు
లార్వ్వర కావలీపెట్టిందిరా

సత్తుపిత్తుల తెలివితో
తను సిత్తమున యున్నాదిరా
తప్పకా తను కొలుచుబత్తుల
ఒప్పగా బ్రోసేదిరా

నిశ్చయముగ సిద్ధయగురునీ

వద్దగూసున్నాదిరా

ముద్దుగా గొలసేటిబత్తుల

ఒప్పుగా చూసేనురా